www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
8 మే 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08

## నేలరాలిన మామిడికాయలు తలలు పట్టుకున్న కౌలు రైతులు



**పాలేరు మే 7 (నినాదం న్యూస్):** బీభత్సకర సుడిగాలులు.. ఒకవైపు ప్రకృతి ప్రకోపంతో నీటి ఎద్దడితో సతమతమైన రైతంగం ఆశించిన మేర పంట దిగుబడి రాక దిగాలు చెందుతున్న తరుణంలో ఉధృతమైన సుడిగాలులుతో మూలిగే నక్కపైతాటిపండు చందంగా తయారయింది రైతుల పరిస్థితి.నిన్న మొన్నటి వరకు విపరీతమైన ఎండలతో తల్లడిల్లిన ప్రజానీకానికి సుడిగాలులు బీభత్సం తో తీవ్రంగా నష్టపోయారు. నేలకొండపల్లి మండల వ్యాప్తంగా సుడిగాలులు మంగళవారం మధ్యాహ్నం రెండున్నర -మిగతా 2లో

### కేంద్రంలో మూడోసారి

# అధికారం బీజేపీదే



**పెద్దపల్లి ప్రతినిధి, మే07( నినాదం న్యూస్):** కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ జోష్యం చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథనిలో బీజేపీ నిర్వహించిన జన గర్జన సభ గాలి దుమారంతో టెంట్ కూలిపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. అనంతరం సభాస్థలికి చేరుకున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, ఇతర నాయకులతో మాట్లాడిన అనంతరం ప్రచార రథంపై సభాస్థలి లోనే ప్రసంగించారు. దేశంలో బీజేపీ 400 సీట్లు గెలుచుకుని మళ్లీ అధికారం చేపడుతుందని భజన్ లాల్ శర్మ అన్నారు. పేదల కోసం కాంగ్రెస్ ఎన్నడూ ఆలోచించలేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలకు గ్యారెంటీ లేదన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో అన్ని అన్ని రంగాలు అభివృద్ధి చెందాయన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశం అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వమే రావాలని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యలా ప్రదీప్ కుమార్ -మిగతా 2లో



### భువనగిరి పార్లమెంటు

# కాంగ్రెస్‌కు కంచుకోట

**-సేవా భావం కలిగిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించండి**

**-చౌటుప్పల్ మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

చౌటుప్పల్ మే 7(నినాదం న్యూస్ ) బిజెపి వ్యాపారస్తుల పార్టీ బిజెపికి ఓటు వేస్తే వృధా అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమాలు అన్నారు. మంగళవారం ఆయన చౌటుప్పల్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని -మిగతా 2లో

## ఊరుకొండలో అడ్డగోలుగా

# అక్రమ మట్టి దందా?

- అనుమతులకు మించి బరితెగింపు పనులు...
- అధికారుల అండదండలే ఇతగాడికి ఆశీర్వాదాలు..
- ఖాళీ అవుతున్న చెరువు ...కన్నెత్తి చూడని అధికారులు..



**పరకాల మే 7 (నినాదం న్యూస్) :** దామెర మండలం ఊరుగొండ గ్రామ శివారులోని కె ఎస్ ఆర్ స్కూల్ పక్కన ఉన్న చెరువులో అనుమతులు ఉన్నాయంటూ ఓ అడ్డదారి నుండి వచ్చే ఓ ప్రబుద్ధుడు అడ్డగోలుగా అక్రమం మట్టి తీసి సొంత వ్యాపారం కోసం ఓరుగల్లు పట్టణంలో ఇటుక బట్టీలకు తరలించడం జరుగుతున్నది. అధికారుల అండదండలే ఇతగాడికి ఆశీర్వాదాలు లెక్క అందుతున్నాయి. ఎవరి లెక్క వారికే అన్నట్లుగా ఎవరి మామూలు వారికి అందజేసి యదేచ్ఛంగా అనుమతులు ఉన్నాయంటూ బరితెగింపుతో అనుమతులకు మించి అక్రమ మట్టి దందా చేస్తూ ఓరుగల్లుకు మట్టి తరలిస్తూ అడ్డగోలుగా అక్రమ సంపాదన సంపాదిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఈ తథంగమంతా గత ఐదు రోజులుగా నడుస్తున్నాయి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. చెరువులో నుండి తీసే నల్ల మట్టి రైతులకు పంట పొలాలలో పోసుకునేందుకు అనుమతులు ఇవ్వవలసిన అధికారులు మామూళ్లకు అలవాటు పడి సొంత వ్యాపారం చేసుకునేందుకు అనుమతులు ఇచ్చి చెరువు మట్టి కాళీ చేసేందుకు ప్రోత్సహిస్తున్నట్లుగా కనబడుచున్నది. బరితెగింపుతో నేషనల్ హైవే పక్కన చెరువులో మట్టి తీస్తున్న అనుమతులకు మించి అడ్డగోలుగా లారీల తో మట్టి తరలిస్తున్న మీకు ఎక్కడి వరకు అనుమతులు ఉన్నాయి. అనుమతులకు మించి హెవీ లోడ్ తో లారీలు ఎందుకు నడుపుతున్నారు ..అనుమతుల కు మించి మట్టి ఎందుకు తీస్తున్నారు..ఈ మట్టి ఎక్కడికి తరలిస్తున్నారు ..అని అడిగే అధికారులే కరువయ్యారు. అన్ని శాఖల అధికారులకు మామూలు అందజేసి ఈ పని ప్రారంభించినట్లుగా పలువురు వాపోతున్నారు. “”దామెర ఎమ్మార్వో ను వివరణ కోరగా””. ఇరిగేషన్ వారి నుండి అనుమతులు తీసుకుని మట్టి తీస్తున్నారని అట్టి మట్టి తరలించే విషయం ఇరిగేషన్ వారిని అడగాలని మాకు ఎలాంటి సంబంధం లేదని సంబంధం లేని సమాచారం తెలపడం జరిగింది. . .” ఎస్సై అశోక్ ను వివరణ కోరగా”.. ఊరుగొండ గ్రామ శివారులోని చెరువు నుండి బట్టుపల్లికి అనుమతులు తీసుకొని మట్టి తరలిస్తున్నారని వారు ఎక్కడికి తరలించేది తెలియదని అట్టి పర్మిషన్ పత్రం మాకు అందజేయడం జరిగిందని తెలియజేశారు.. “”ఇరిగేషన్ ఈ ఈ నీ వివరణ కోరగా.”” . అవునా మట్టి తీస్తున్నారా అంటూ ఫోన్ కట్ చేసి మళ్లీ ఫోన్ చేస్తే స్పందించడం లేదు. . ఈ తతంగమంతా చూస్తే అన్ని శాఖల అధికారులకు మామూలు ముట్టజెప్పి ఈ ప్రబుద్ధుడు చెరువులో మట్టి తీసి సొంత వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులకు మట్టి తరలిస్తూ అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఈ అక్రమ మట్టి దందా కు జీవం పోస్తున్న అధికారులపై మరియు ఆ ప్రబుద్ధుడిపై చర్యలు చేపట్టాలని రైతులకు పోయవలసిన మట్టి వ్యాపారస్తులకు మట్టి పోస్టు అక్రమ మట్టి దందాకు తెర లేపుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు వాపోతున్నారు



# పార్కింగ్ స్థలాలు కానరాని మంచిర్యాల పట్టణం

**మంచిర్యాల టౌన్ మే 07 ( నినాదం న్యూస్)**
మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో వందల సంఖ్యలో వివిధ షాపులు ఉన్నాయి.కానీ ఈ షాపులలో దాదాపు అన్ని కాంప్లెక్స్లకు వాహనాలు నిలపడానికి పార్కింగ్ స్థలాలు లేవు. వీరికి పార్కింగ్ స్థలం లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ లు, బంగారు దుకాణాలు,బట్టల దుకాణాలు, కిరాణా దుకాణాలు, పండ్ల దుకాణాలు, కంగన్ హాల్ షాపులు, ఇతరత్రా దుకాణాలు యజమానులు నిర్వహిస్తున్నారు. కానీ వీరికి పార్కింగ్ స్థలం లేకపోవడంతో రహదారి మధ్యలో వాహనాలు నిలుపుతున్నారు. వీరు ఇలా వాహనాలు మార్గమధ్యంలో నిలపడం వలన మార్కెట్ కి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు సైతం జరిగే అవకాశాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. షాపులు నిర్వహించే యజమానులకు అసలు గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ నిమిత్తం వదిలివేయాల్సి ఉండగా వీరు గ్రౌండ్ ఫ్లోర్ లో సైతం ఏదో ఒక షాప్ నిర్వహిస్తూ పురపాలక సంఘం నుండి అడ్డదారుల్లో లైసెన్సులు తెచ్చుకొని వివిధ షాపులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలకు కారణమవుతున్నారు. మార్గమధ్యలో వాహనాలు నిలుపుతున్న స్థలాలలో వీధి వ్యాపారులు వివిధ వ్యాపారాలు చేస్తున్నారు వీరు ఇలా మార్గమధ్యలో వ్యాపారాలు చేయడం వలన ఏదైనా ప్రమాదం జరిగితే ముందుగా వీరికి జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ విషయంలో వీరు ఎలాంటి జాగ్రత్తలు వహించకపోవడం వీధి వ్యాపారుల ప్రాణ నష్టానికి దారి తీయవచ్చు. పురపాలక సంఘం అధికారులు వీరికి ఏదైనా స్థలంలో షెడ్లు నిర్మిస్తే పురపాలక సంఘానికి ఆదాయంతో పాటు వీరికి భద్రత కల్పించిన వారవుతారు. కానీ పురపాలక సంఘం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిద్రపోతున్నారు.ఇప్పటికి ఎన్నో రాజకీయ పార్టీల అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటల్ గెలిచి వారి స్వలాభం చూసుకున్నారు తప్పితే మంచిర్యాల పట్టణానికి ప్రధాన సమస్యగా ఉన్న పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడంలో రాజకీయ పార్టీల నాయకులు విఫలమయ్యారు. సంబంధిత శాఖ ఉన్నత అధికారులు ట్రాఫిక్ సమస్యను గాలికి వదిలేసారు. సామాన్య ప్రజలు పడే ఇబ్బందులను అధికారులు మరియు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తూ ఆనందపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కళ్ళు తెరిచి పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను దూరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.






# భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్‌కు కంచుకోట

**మొదటి పేజీ తరువాయి...** రైతాంగ సోదరులందరికీ అమల్లో ఉన్న రైతు బీమా, రైతు బంధం పథకం కింద 7624 కోట్లు మంజూరు చేసాం. కొంతమంది సీఎం పైన ఫిర్యాదులతో అవి నిలిచిపోయాయి. భువనగిరి లోక్సభ స్థానం ఎప్పుడూ కాంగ్రెస్కు కంచుకోట. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం రావడానికి ఈ ప్రాంత ఓటర్లు అత్యధికమంది ఎమ్మెల్యేలను గెలిపించి పంపించారు. ఇందిరమ్మ ప్రభుత్వం మహిళలను మహారాణులుగా చూస్తుంది. డ్వాక్రా మహిళల కు అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణం కింద వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ ఏడు నుంచి డ్వాక్రా మహిళ లకు వడ్డీలేని రుణాల కింద చెక్కులు పంపిణీ చేశాము అన్నారు. మూడు నెలల్లోనే 30వేల మంది నిరుద్యగులకు ఉద్యోగాలు కల్పించాం అన్నారు. మూసి కాలువలు మరమ్మతు చేయాలని నిర్ణయించి తెలిపారు. రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు బాగుండాలంటే భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఓవైపు, మోడీ అదానీ అంబానీ మరోవైపు నిలుచున్నారని తెలిపారు. ఈ దేశ సంపద ఇక్కడి ప్రజలకు ప్రజలకే పంచాలని రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసినట్టు తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు రిజర్వేషన్లు రద్దు చేసేందుకు 400 సీట్లు ఇవ్వాలని బిజెపి కోరుతుందని తెలిపారు. సేవా భావం కలిగిన వ్యక్తి యువజన సంఘంలో క్రియాశీలకంగా పనిచేసిన నాయకుడు భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# నేలరాలిన మామిడికాయలు తలలు పట్టుకున్న కౌలు రైతులు

**మొదటి పేజీ తరువాయి...** గంటల నుండి మొదలై రాత్రి వరకు కొనసాగాయి. మండలంలోని మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలుస్తోంది. మామిడి కోసే దశలో సుడిగాలుల తీవ్రత వలన మామిడి తోటల్లో మామిడి కాయలు రాలిపడ్డా యి. అదును చూసి వీచినగాలులు తీవ్రతకు మామిడి రైతులతో పాటు వ్యాపారులు సైతం నష్టపోయారు. ప్రధానంగా నేలకొండపల్లి మండలంలో బుద్ధారం అప్పల నరసింహపురం పైనంపల్లి చెన్నారం తదితర ప్రాంతాలలో మామిడి రైతులు అపార నష్టాన్ని చవి చూశారు. గాలుల తీవ్రతకు ఆయా గ్రామాలలో విద్యుత్ వైర్లు చెట్లు ఉయ్యాల మాదిరిగా ఊగినాయి. దీంతో మండల వ్యాప్తంగా భయం గుప్పెట్లో జనాలు గడిపారు. మండల వ్యాప్తంగా మధ్యాహ్నం నుండి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన నందిగామ కంచికచర్ల విజయవాడ ఖమ్మం ప్రాంతాలకు చెందిన వ్యాపారులు మామిడి తోటలను కొనుగోలు చేసి పెట్టుబడి పెట్టి వ్యాపారం నిర్వహిస్తూ పంట చేతికొచ్చే దశలో పెనుగాలులకు మామిడికాయలు నేలరాలడంతో తీవ్రంగా నష్టపోయారని తెలుస్తోంది.దీంతో మండల వ్యాప్తంగా తాగునీటికి జనం తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం

**మిర్యాలగూడ, మే 7(నినాదం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం స్థానిక ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ దాసరి డానియల్ అధ్యక్షతన మంగళవారం రాజీవ్ భవన్ లో నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వారికి వివరిస్తూ ప్రచారం చేసిన తరువాత స్థానిక కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్ భవన్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఎల్ఆర్, డానియల్ సమావేశంలో మాట్లాడుతూ రైతుబంధు డబ్బులను వ్యవసాయ శాఖ ఖాతాలలో వేసినదని రైతుల ఖాతాలలో వేయడానికి ఎన్నికల సంఘం నిలిపివేసిన కారణంగా 13న రైతులందరికీ వారి ఖాతాలలో రైతుబంధు పడుతుందని రైతు రుణమాఫీ ఆగస్టు 15న 2 లక్షల రుణమాఫీ ప్రతి ఒక్కరి ఖాతాలలో జమవుతుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటగా మేనిఫెస్టోలోని పాంచ్ న్యాయ ఐదు పథకాలను అమలు చేస్తుందని దేశ ప్రజల కోసం యువ న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, శ్రామిక న్యాయం, సమానత్వ న్యాయం పథకాలను అమల్లోకి తెచ్చి కష్టకాలంలో ఉన్న పేద ప్రజలను రాహుల్ గాంధీ ఆదుకుంటారని రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత తీసుకొస్తామని అదేవిధంగా వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ మినహాయింపులు తీసుకొస్తామన్నారు.

# బావమరిదిని భావ దారుణ హత్య



**అల్వాల్, మే 7 (నినాదం న్యూస్):**
అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భారతి నగర్ టెంపుల్ అల్వాల్ లో దారుణం చోటు చేసుకుంది..బావమరిదిని బావ హత్య చేసిన ఘటన కలకలం రేపింది. టెంపుల్ అల్వాల్ నివాసం ఉంటున్న యుగేందర్ సుబ్రహ్మణ్యం ల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిన్న రాత్రి ఒంటిగంట సమయంలో యుగంధర్ ను బండరాయితో హతమార్చిన సుబ్రహ్మణ్యం పిల్లలతో సహా పరారీ అయినట్లు పోలీసులు తెలిపారు. బండరాయితో చాతిపై బలంగా మోదడంతో అతను తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మరణించాడు. కేసు నమోదు చేసుకున్న అల్వాల్ పోలీసులు సుబ్రహ్మణ్యం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా సీనియర్ నాయకులు శారద యాదగిరి నాయక్ వివాహ వార్షికోత్సవం




**మహేశ్వరం, మే 7 ( నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా గిరిజన ప్రధాన కార్యదర్శి సభావాట్ శారద యాదగిరి నాయక్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి పరిధిలోని తన స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన వార్షికోత్సవం ఈ కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయకులు పార్టీ శ్రేణులు దంపతులకు పూలు మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ, అభిమానులు, బంధుమిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి వారి వివాహ వార్షికోత్సవ ఆనందోత్సవాల మధ్య పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పెద్దలు చిన్నలు అభిమానులు ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు స్నేహితులు బంధువులు సీనియర్ నాయకులు, శారద యాదగిరి నాయక్ లకు ఆశీర్వదించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, పెద్ద ఎత్తున తరలివచ్చి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు సక్రు నాయక్, కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మూడోసారి అధికారం బీజేపీదే

**మొదటి పేజీ తరువాయి...** అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు ,తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వినోద్ సెల్వం ,మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి రెడ్డి ,పార్లమెంట్ ప్రభారీ నరేందర్ రెడ్డి , సహ ప్రభారీ రమేష్ , కో ఆర్డినేటర్ సుహాసిని ,పార్లమెంట్ కన్వీనర్ వేంకటేష్ , కౌన్సిల్ మెంబెర్ కొండపాక సత్య ప్రకాష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు , గొట్టిముకుల సురేష్ రెడ్డి , చల్ల నారాయణ రెడ్డి , కందుల సంధ్య రాణి,మల్కామోహన్ రావ్, కో కన్వీనర్ నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, పోతరవేణి క్రాంతికుమార్,సీనియర్ నాయకులు మచ్చ గిరి రాము, మట్ట శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి మే 7( నినాదం న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెనుబల్లి మండలంలో బయన్నగూడెం, తుమ్మలపల్లి, కుప్పనగుంట్ల, ముత్తగూడెం, మర్లకుంట గ్రామాలలో ఎమ్మెల్యే రాగమయి పర్యటించారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పొంగులేటి శ్రీలక్ష్మీ కలిసి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసాయం రఘురామిరెడ్డికి భారీ మెజారిటీ రావాలని ఆకాంక్షిస్తూ... మండలంలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ....రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థికి ముఖ్యంగా సత్తుపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలి, కాంగ్రెస్ పార్టీ తరుపున మనందరం కలిసి కట్టుగా గ్రామ నాయకులు,కార్యకర్తలు ఐక్యమత్యంగా పని చెయ్యాలి అని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన 3 నెలల్లోనే ఇచ్చిన హామీల ప్రకారం అన్ని పథకాలు ప్రవేశపెట్టింది... సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేరుస్తుంది... గ్రామాల్లో అన్ని సమస్యలు పూర్తి స్థాయిలో జిల్లా మంత్రివర్యులు సహకారం తో పూర్తి చేసి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు ,తదుపరి రానున్న సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించాలి అని ఆకాంక్షిస్తూ... కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు సోమరాజు సీతారామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, బుక్కా కృష్ణవేణి, ఈడా కమలాకర్ రావు, గూడూరు మాధవరెడ్డి, దొంతు మాధవరావు, కావిటి శ్రీను, పసుమర్తి విశ్వనాథ్ , వెంకటేశ్వర్ రెడ్డి, గద్దె శ్రీను, రామకృష్ణారెడ్డి, వేముల కృష్ణయ్య, సతీష్, మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ లో విద్యుత్ ఘాతంతో.. కాలిన డీజిల్ ఇంజన్..!



**పాలేరు మే 7(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం సబ్ స్టేషన్లో సోమవారం సాయంత్రం విద్యుత్ ఘాతంతో సబ్ స్టేషన్ లోని మంటలు చుట్టుపక్కల పొలాలలోకి వ్యాప్తి చెందడంతో చెరువు మాదారం గ్రామానికి చెందిన రైతు ఆకుల దేవేందర్ కాలి బూడిదయ్యింది. వ్యవసాయం చేసేందుకు గాను డీజిల్ ఇంజన్ ఉపయోగిస్తారు. బావులు లేకపోవడం బోర్లు పడకపోవడం వలన ఇంజన్తో వ్యవసాయం సాగు చేసుకుంటూ ఉంటారు. అకస్మాత్తుగా సబ్ స్టేషన్లో మంటలు చెలరేగి చుట్టుపక్కల పొలాలకు విస్తరించటంతో పొలం వద్ద ఉన్న ఆయిల్ ఇంజన్ మరియు పైపులు కాలి ముద్ద అయ్యాయని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల విద్యుత్ శాఖ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ప్రమాదం వలన జరిగింది. మేమేం నష్ట పరిహారం చెల్లించలేం మా చేతుల్లో ఏమీ లేదు. అంటూ సమాధానం ఇచ్చారని తనకు 20,000 రూపాయల నష్టం వాటిల్లి నట్లుబాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో ఇటీవల డబుల్ బెడ్రూమ్ సముదాయంలో కూడా విద్యుత్ షాక్ గురై ఓ వృద్ధురాలు తీవ్రంగాగాయపడిన సంగతి మరువక ముందే మండల కేంద్రానికి సమీపంలో సబ్ స్టేషన్ లో మంటలు చెలరేగి ఓ రైతు నష్టపోయినప్పటికీ అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొని రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురురైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# అప్పుల బాధ తట్టుకోలేక రైతు ఆత్మహత్య



**జమ్మికుంట,మే7(నినాదం న్యూస్):** యాసంగి సీజన్ లో వ్యవసాయం చేయుటకు తీసుకువచ్చిన అప్పులు తీర్చలేక గడ్డి మందు తాగి వల్బపూర్ లో పోతరాజు పోచాలు ఆత్మహత్య చేసుకున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు..ఎస్సై తోట తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలంలోని వల్బపూర్ గ్రామానికి చెందిన పోతరాజు పోచాలు, 45 సంవత్సరాలు తనకున్న వ్యవసాయ భూమిలో ఈ యాసంగి సీజన్ లో మొక్కజొన్న,వరిపంట సాగు చేయగా పంటలకు సరిపడా నీళ్లు లేక పంట ఎండి పోయిందని దీనితో పంట దిగుబడి సరిగా రాక బంధువుల దగ్గర వ్యవసాయ పెట్టుబడులకు తెచ్చిన అప్పులు ఎలా తీర్చలో అర్థం కాక జీవితం పై విరక్తి చెంది మనస్తాపం తో మే1న రాత్రి 7 గంటలకు గడ్డి మందు తాగగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 10:23 గంటలకు మృతి చెందాడని మృతుని భార్య పోతరాజు సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నల్లగొండ ఎంపీ సీటు బీఆర్ఎస్ దే

**కోదాడ, మే 7(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తురక కాశ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ యాకోబ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల హామీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ తాగునీరు రైతు రుణమాఫీ 500 బోనస్ తదితర హామీలను అమలుపరచడంలో విఫలమైన కాంగ్రెస్కు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధ చెప్పాలని కోరారు. మతోన్మాద బిజెపిని నమ్మవద్దని, బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం పెను ప్రమాదంలో పడుతుందన్నారు.

# కారు గుర్తుకు ఓటేద్దాం..
# తెలంగాణను కాపాడుకుందాం



**పరకాల మే 7 (నినాదం న్యూస్ ):** కాంగ్రెస్ చేతిలో తెలంగాణ ఆగం కాకూడదంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మంగళవారం పరకాల పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్ లో వాకర్స్ ని,కూరగాయల మార్కెట్,లేబర్ అడ్డా, బస్ స్టాండ్ కూడలి తదితర ప్రాంతాల్లో పర్యటించారు.పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరకాల పట్టణంలో కూరగాయల మార్కెట్ నిర్మిస్తే..నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మార్కెట్ కు కరెంటు సప్లై ఇవ్వడం లేదన్నారు.కరెంటు సప్లై లేక ఫ్యాన్లు నడవక వ్యాపారస్తులు,ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.దుకాణాలు కూడా తెరిచే పరిస్థితి లేదని అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ మోసాలను నమ్మొద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కెసిఆరే శ్రీ రామ రక్ష
## -కేసముద్రం పట్టణ బి అర్ ఎస్ అధ్యక్షులు వీరు నాయక్



**కేసముద్రం, మే 7, (నినాదం న్యూస్):** మహబూబాబాద్ భారాస పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ ఈరోజు కేసముద్రం పట్టణము లో ఇంటింటి కి ప్రచారం నిర్వహించారు.అందులో భాగంగా కేసముద్రం స్టేషన్ లో కిష్టాపురం ఎర్రగడ్డ కాలనీ ఆదర్శనగర్ లో ఇంటింటి ప్రచార చేయడం జరిగింది. బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నజ్జు, మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ, మండల ఉపాధ్యక్షుడు రేణిగుంట్ల సుధాకర్, మాజీ వార్డు సభ్యులు తరాల వెంకన్న, నర్సింగ్ వెంకన్న, లలిత, బి ఆర్ ఎస్ నాయకులు మిట్టగడుపుల మహేందర్, గొట్టం లక్ష్మణ్, గుల్లపల్లి రాజేష్, వంగాల అశోక్, జెకె రమేష్ తారా సింగ్ సుధాకర్, తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు

# స్వామిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ ఛైర్మన్ దూదుచౌహాన్



**మహేశ్వరం, మే 7 (నినాదం న్యూస్):** భగవాన్ ఫౌండేషన్ ఛైర్మన్ దూదు చౌహాన్, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్య గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు శారద యాదగిరి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అబిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారో గ్యాలు సుఖసంతో షాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్న ట్లుగా భగవాన్ ఫౌండేషన్ ఛైర్మన్ దూదుచౌహాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. ఆలయ అభివద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యంపూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనంతరం స్థానిక భక్తులు వారి కి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలు వతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కేతవత్ శక్రు నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, పెద్దలు అభిమానులు ప్రధాన అర్చకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను గెలిపించాలంటూ ఉపాధి కూలీల వద్ద ప్రచారం

**భీమదేవరపల్లి మే 7 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం వంగరలో మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోమే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల లో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్,కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఉపాధి హామీపని చేస్తున్న కూలీలను అభ్యర్థించడం జరిగింది,తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో ఆయన ఉద్యమాన్ని నడిపించారని ఈసారి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోవినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

## భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**మహేశ్వరం, మే 7 (నినాదం న్యూస్):** చేవెళ్ల లోక్సభ నియోజకవ ర్గానికి గత 20 ఏళ్లలో ఏ పార్టీ బీసీ అభ్యర్థిని నిలపలేదని, అలాంటిది భారాస అధినేత కేసీఆర్ 93 బీసీ కులాలను ఏకం చేసిన కాసాని జ్ఞానేశ్వర్ను బరిలో ఉంచారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బీసీల అభ్యు న్నతి కోసం కాసాని జ్ఞానేశ్వర్ ను ఓటుతో ఆశీర్వదిం చాలని ఓటర్లను కోరారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్నర్ మీటింగ్లో కేటీఆర్ పాల్గొని మాట్లా డారు. ఈ ఎన్నికల్లో 10-12 ఎంపీ సీట్లను గెలిపిస్తే ఆరు మాసాల్లో కేసీఆర్ రాజకీయాలను శాసిస్తారని అన్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సంద ర్భంగా ఇచ్చిన హామీలను అమ చేయకుండా ప్రజ లను మోసం చేస్తోందన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్లో కారు గుర్తుపై ఓట్లు వేసి రాష్ట్ర ప్రభుత్వా నికి బుద్ధి చెప్పాలన్నారు. భాజపా నాయకులు అయో ధ్యలో రాముడి గుడి కట్టామని ఓట్లు అడుగుతు న్నారు.. కేసీఆర్ యాదాద్రి కట్టిన విషయాన్ని ఓటర్లు గుర్తుంచుకోవాలన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ మాట్లా




డుతూ.. మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ప్రజలకు తెలిసిపోయిందన్నారు. కారు గుర్తుపై ఓట్లేసి గెలిపిస్తే రాజేంద్రనగర్ నియోజక వర్గం రూపురేఖలను మారుస్తానన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. పదేళ్ల కాలంలో అవ సరం రాని గండి పేట్, హిమాయత్సాగర్ జలాలనునేడు విడుదల చేస్తున్నారంటే రేవంత్రెడ్డి పాలనబడంగ్ పేటలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

**బాలాపూర్ సమావేశంలో..**

మహేశ్వరం నియోజకవర్గానికి మంజూరైన మెడి కల్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కొడంగలు తరలించుకపోయారని కేటీఆర్ విమ ర్శించారు. బడంగ్ పేట కార్పొరేషన్ గాంధీనగర్లో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లా డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహేశ్వరానికి సబితారెడ్డి కోరిక మేరకు అప్పటి సీఎం కేసీఆర్ రూ. 170 కోట్లు మంజూరు చేశారని.. ఆ నిధులు విడుదల కాకుండా రేవంత్రెడ్డి ఇప్పుడు మోకాలడ్డేస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమలను కాపాడుకునే సోయి ఈ ప్రభుత్వానికి లేదని, వెయ్యి కోట్లతో పెట్టుబడి పెట్టేం దుకు ముందుకు వచ్చిన కార్నింగ్ అనే పరిశ్రమ చెన్నైకి తరలి వెళ్లిందని, రూ.3700 కోట్లతో కేన్స్ టెక్నాలిజీ అనే కంపెనీ కొంగర్క లాన్లో పరిశ్రమ పెట్టేం దుకు ముందుకు వచ్చిందని.. ప్రతిఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ ఓటు వేసి పారిజాత గుర్తించాలని కేటీఆర్ కోరారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ కేటీఆర్ రోడ్ సోలో మధుర నగర్ కాలనీ వాసులు ఆదిత్య శర్మ, రాజేశ్వర్ రెడ్డి, రామారావు, రాజేందర్ రావు, తిరుపతయ్య, వెంకటేష్ తదితరులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలు చేస్తున్న ఎంఐఎం, బిజెపిలను ఓడిద్దాం

## సెక్యులర్ వ్యవస్థను బలపరిచే ఇండియా కూటమి నీ గెలిపిద్దాం: ఈటి నరసింహ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

**మహేశ్వరం, మే 7 (నినాదం న్యూస్) :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హైదరాబాద్ పార్లమెం టు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సింగరేణి కాలనీలో సిపిఐ హైద్రాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన జరిగింది. ఇండియా కూటమి హైదరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వలి ఉల్లా సమీర్ ని గెలిపించాలని కోరుతూ మీటింగు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈటి నరసింహ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికలు జరుగుతున్నాయని దేశంలోని మీడియా సంస్థలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ప్రశ్నలు సంధించాల్సిన సమయంలో మోడీ ప్రభుత్వానికి బాకాలు ఊదుతూ నిసిగ్గుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. యూట్యూబ్ ఇతర సామాజిక మాధ్యమాలలో మోడీ ప్రభుత్వ విధ్వంస రాజకీయాలను మేధావి వర్గం సామాజిక ఉద్యమకారులు ప్రశ్నిస్తూ ప్రజల గొంతు గా నిలుస్తున్నారని తెలిపారు.

నరేంద్ర మోడీ ఈ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు వస్తాయని మొదటి దశ ఎన్నికల్లో ప్రచారం ముమ్మరంగా చేశారు. కానీ అనేక సర్వేలు ప్రజల్లో ఉన్న వ్యతిరేకత అర్థమైన తర్వాత రెండవ దశ లో హిందూ ముస్లిం మత రాజకీయాలు చేయడానికి ప్రయత్నం చేశాడు. కాంగ్రెస్ పైన విషం చిమ్ముతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ముస్లిం లీగ్ అని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంపదను ముస్లింలకు ఇస్తారనే తప్పుడు ప్రచారం చేస్తూ తన దిగజారుడు రాజకీయాలను బహాటంగా ప్రదర్శిస్తున్నాడు. ఇది కూడా పనిచేయదని గమనించిన మోడీ మూడో పేజీ ముందు ఎన్ డి ఏ గ్యారెంటీ అని ప్రజల ముందు వాగ్దానం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడనీ విమర్శించారు.

గత ఎన్నికల ముందు నిరుద్యోగులకు కోట్లాది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని రైతుల యొక్క




ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు కట్టించి ఇస్తానని అనేక వాగ్దానాలు చేసి వాటి అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. కానీ దేశ సంపదను తన దత్తపుత్రులైన 22 కార్పొరేట్ అధిపతులకు 16 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగింది. పేద ప్రజలకు రైతాంగానికి ఇచ్చే సబ్సిడీల పైన బిజెపి నాయకులు అనేక సందర్భాలలో ఉచిత పథకాలు అని ఇవి ప్రజలను చేతగాని వారిగా మారుస్తాయని పేద ప్రజల పట్ల తన అక్కస్సును తెలిపారు . బిజెపి ఎంఐఎం పార్టీలు ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టి వారు ఎప్పుడు కలిసి ఉండకుండా ఉండేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ విభజన రాజకీయాల ద్వారా ఓట్లు దండుకోవాలని కుట్రలు పన్నుతున్నారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలపైన సిబిఐ ఈడి, ఐటి, సిబిఐ దాడులు జరిపి బెదిరింపులకు పాల్పడి తమ పార్టీలోకి చేర్చుకున్నారు. రాజకీయ పార్టీలను చీల్చడము, జైల్లో పెట్టడం జరుగుతున్న పరిస్థితుల్లో తమ రాజకీయ శత్రువు ఎంఐఎం అని ప్రకటిస్తున్న బిజెపి ఎందుకు ఎంఐఎం రాజకీయ పార్టీ నాయకుల పైన సిబిఐ ఈడి,ఐటి రైడ్లు జరపడం లేదో ప్రజలకు అర్థమైందని అన్నారు. కుమ్మక్కు రాజకీయాలకు చరమగీతం పాడేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవిష్యత్తులో ఓటు హక్కు అనేది ఉండదు. రాచరిక పరిపాలన కొనసాగిస్తారు. కనీసం ఐదేళ్ల కు ఒకసారైనా ప్రజల దగ్గరికి వచ్చి ఓటు అడిగే అవకాశం లేకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను లేకుండా చేయాలనేది వారి రహస్య ఎజెండా తెలిపారు.

ఎలక్ట్రోరల్ బాండ్స్ ద్వారా కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై వారి దోపిడీ కి అడ్డంగా ఉన్న చట్టాలను మార్చి వేలాది కోట్ల రూపాయలు వారి నుంచి దండుకొని ఎన్నికల వ్యవస్థలో బిజెపి ఖర్చు చేస్తున్నది.తిరిగి 3వ సారిఅధికారం లోకి రావాలనుకుంటున్న బిజెపి కలలను అడ్డుకో వడానికి సమాజంలో ఉన్నటువంటి మేధావులు ప్రజలు ప్రజాస్వామికవాదులు ఆలోచించి ప్రజా స్వామ్య వ్యవస్థను వ్యవస్థను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్, జిల్లా కౌన్సిల్‌సభ్యులు సక్రిబాయి, ఆరుట్ల రాజకుమార్, సిపిఐ ఐఎస్ సదన్‌డివిజన్ కార్యదర్శి మహమూద్, కౌన్సిల్ సభ్యులు జంగయ్య, ఆర్ బాలకృష్ణ, చైతన్య, రూప్ సింగ్ నర్సింగ్ రావు, అంజయ్య సిపిఐ శాఖ కార్యదర్శి, రాజు నాయక్, పాండు నాయక్, దశరథ నాయక్, డివిజన్ సహాయ కార్యదర్శి రూప్సింగ్, రేణుక భారతి కమిలి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**మహేశ్వరం, మే 7 (నినాదం న్యూస్):** పేదల గొంతుకైన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బలపరుస్తూ కారుగు ర్తుకు ఓటు వేయాలని కోరుతూ మంగళవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల సంఘం కార్యదర్శి రావిచేడ్ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నమ్మించి మోసం చేసిందని వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే పేదల కష్టాలు తొలగుతా యని ఓటర్లకు వివరించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు యాదయ్య, వసంత, నాయకులు కస్న నాయక్, బిరప్ప, రాజు, బొగురమ్మ, రవి, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాగరి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, మే 7 (నినాదం న్యూస్)** మల్కాజ్గిరి పార్లమెంట్ డిఆర్ఎస్ అభ్యర్థి రేగడి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలిపిద్దామని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం వెంకటాపురం డివిజన్ బూత్ లెవెల్ కమిటీ మీటింగ్లో ప్రసంగిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వము ఉన్నప్పుడు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ టిఆర్ఎస్ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీసీ చైర్మన్ నంది కంటే శ్రీధర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌లను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**పాలేరు మే 7(నినాదం న్యూస్)** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాయ కన్ గూడెం చెక్ పోస్ట్, తిరుమలాయ పాలెం మండలం, సుబ్లేడ్ క్రాస్ రోడ్ లో గల జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి తనిఖీ చేశారు. ఈనెల 13 వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణ జరుగ కుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. సరి హద్దు ఇరువైపులా వచ్చి పోయే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీ ల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు పాటిస్తూ... ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొవాలని అన్నారు. ప్రధానంగా తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకొవాలన్నారు. ప్రజలు ఎవరైనా నగదును వెంటబెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు. ఆధారాలు లేనట్లయితే నగదు జప్తు చేస్తారని అన్నారు.

## బాల్య స్నేహితురాలికి
# పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**రూ.50 వేలు ఆర్థికసాయం చేసిన 1991 ఏస్ఏస్‌సి బ్యాచ్**



**కేసముద్రం మే 7 (నినాదం న్యూస్):** తమతో చదివిన బాల్య మిత్రురాలు కష్టాల్లో ఉందని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. కేసముద్రం మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో 1990-91 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం చేశారు. తమ స్నేహితురాలు ఇప్పుడు సింగ్ జ్యోతి భర్త వెంకటేశ్వర్లు ప్రమాదం వల్ల బాధపడుతున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కొంత డబ్బు జమచేశారు. అలా పోగు చేసిన రూ.50,000 నగదును ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె భర్త వెంకటేశ్వర్లు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటికొండ కిషోర్, నల్ల కిరణ్ కుమార్, సంక పెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, మునికుంట్ల కన్నయ్య, పాసి కంటి శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, కళావతి, ఉష, తులసి, జి.జ్యోతి, శోభ, ఏస్ జ్యోతి నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయకుని
# భారీ మెజార్టీతో గెలిపించాలి

**టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభురాణి యువ నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్**



**కేసముద్రం మే 7 (నినాదం న్యూస్):** కేసముద్రం పట్టణ పరిధిలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా ఈరోజు కేసముద్రం టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభురాణి ఆధ్వర్యంలో యువ నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్ ప్రచారం చేశారు.కార్యక్రమం లో మాజీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఓలం రమేష్, ఆయూబ్ ఖాన్, మాజీ స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు పరాంకుశం అన్నపూర్ణ శ్రీహరి, సీనియర్ నాయకులు బానోత్ బలు నాయక్,విజేందర్ రెడ్డి, బిర్రు యుగంధర్, మద రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాం.. రైతుకు అపార నష్టం.



**ధర్మారం మే 6 (నినాదం న్యూస్):** మండలంలో మంగళవారం రోజు కురిసిన వర్షానికి అన్నదాత అదలా గోత్రం అయినాడు. రైతుకు చేతికి వచ్చిన వడ్ల పంట అమ్ముకునే దశలో ఉన్నందున అలాగే మామిడి రైతు కూడా కాయలు అమ్ముకునే దశలో ఉన్నందున ఈదురు గాలులకు మామిడి తోటలో ఉన్న కాయలు మొత్తం నేలరాలి అపార నష్టం జరిగింది. మల్లాపూర్ , కమరా?న్పేట గ్రామాలలో అక్కడక్కడ వడగల్లు కూడా పడ్డట్టు సమాచారం ముందస్తు చర్యలు వడ్ల దగ్గర తీసుకోకపోవడంతో ధాన్యం మొత్తం వర్షపు నీరు కు కొట్టుకుపోయి రైతుకు నష్టం జరిగింది .

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు న్యాయం

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి మే 7 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మంగళవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విలేకరులతో మాట్లాడుతూ దళిత బహుజనులు 70 శాతం కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలంగాణ లోని ప్రజలు గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరిపాలనను తెలంగాణ రాష్ట్రంలో కోరుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ ఇప్పుడు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సబ్బండ వర్గాల ప్రజలు భారతదేశం లోని వివిధ పార్టీలు ప్రజలు, సంఘాల నాయకులు కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొని వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తప్ప మనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు మనుగడ ఉండదని అంతేకాకుండా భారతదేశంలో అనేక రాష్ట్రాలలో దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నది మొన్న మణిపూర్ సంఘటన నిన్నటి రోజు భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పలుమార్లు బిజెపి జాతీయ నాయాకులు మాట్లాడడం చాలా బాధాకరం అన్నాను .బిజెపి ప్రభుత్వంలో ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే ప్రైవేటీకరణ చేయడం భారతదేశంలో ప్రైవేటు వ్యక్తులకు పారిశ్రామికవేత్తలకు కొమ్ము కాస్తున్నది. సామాన్య ప్రజలకు ఏమి చేయలేదు నిత్యవసర సరుకుల ధరలు పెరగడం డీజిల్ పెట్రోల్ ధరలు పెంచడం తప్ప ఏమిచేయలేదు.ప్రతి సామాన్య వ్యక్తికి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని చెప్పడం ,నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని చెప్పడం. నోట్ల రద్దు అంతే కాకుండా రైతులు గత సంవత్సరం పాటు రైతు సమస్యల పైన నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఎండ వాన చలి లెక్కచేయకుండా సంవత్సరం పాటు నిరసన కార్యక్రమం చేశారు. రైతు చట్టాలకు వెనక్కి తీసుకుంటామని చెప్పి ఈరోజు వరకు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గెలిచాల రాజేందర్ రావును భారిమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, మారుపాక రవీందర్,మేకల రవీందర్,ఎర్ర ప్రకాష్, పొన్నాల వినోద్, గంగారపు రవి, గిరిమళ్ళ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి బీఆర్ఎస్ కార్పొరేటర్లు

- **కారు దిగి కాషాయం కండువాలు కప్పుకుంటున్న నాయకులు**
- **సొంత పార్టీ నేతలను కాపాడుకోలేక చేతులు ఎత్తేసిన సబిత**
- **అందెల ఆధ్వర్యంలో భాజపాలో చేరిన మీర్పేట్ కార్పొరేటర్ మమతా ప్రవీణ్**



**మహేశ్వరం, మే 7 (నినాదం న్యూస్):** మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సొంత పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను కాపాడుకోలేక చేతులు ఎత్తేశారు.మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో ఇప్పటికే మీర్పేట్ 8 మందికార్పొరేటర్లు బీజేపీలో చేరగా... ఈరోజు మరో కార్పొరేటర్ బెల్లంకొండ మమతా ప్రవీణ్ కాషాయం కండువా కప్పుకున్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో... బంజారాహిల్స్ నివాసంలో పార్టీలో చేరారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో యువత, మహిళలు అత్యధికంగా పాల్గొని భారీ పోలింగ్ శాతం నమోదు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, అధ్యక్షులు పెండ్యాల నరసింహ, చెరుకుపల్లి వెంకటరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు లీలా రవి నాయక్, చెవ్వ శ్రవణ్, నాగరాజు సహా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అన్మాస్ పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జడ్పిటిసి దశరథ్ నాయక్



**మహేశ్వరం, మే 7 (నినాదం న్యూస్):** నాగర్ కర్నూలు పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కడ్తాల్ మండలంలోని అన్మాస్ పల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యువకుడు, విద్యావంతుడు బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయడంలో అపార అనుభవం కలిగిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. అలాగే ప్రచారంలో భాగంగా అన్మాస్పల్లి గ్రామానికి చెందిన భూదేవి మైసమ్మ కూతురు శిరీష వివాహ ఇటీవలే జరిగింది. ఆ పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5116/ రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతియ్య రైతు డైరెక్టర్ నరసింహ గ్రామ అధ్యక్షుడు మహేష్ నాయకులు విష్ణు భాస్కర్ ఈశ్వర్ దేవుల బ్రహ్మ మల్లేష్ శేఖర్ సురేష్ మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం



**భీమదేవరపల్లి మే 7 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండల కేంద్రమైన భీమదేవరపల్లి లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్ పాల్గొని గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ కేంద్రంలో బిజెపి చేసింది ఏమీ లేదని అన్నారు.సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే,నిత్యవసర సరుకుల ధరలు తగ్గి సామాన్యుల కు అందుబాటులోకి రావాలంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని జరిగింది. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గెలిచారు రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారుపాటి శ్రీనివాస్ రెడ్డి, చాగంటి వెంకటేశ్వర్లు, ఎరుకపల్లి ఆనందం, సాతూరి మొగిలి, సింహాద్రి శ్రీనివాస్, మిడిదొడ్డి కుమారస్వామి, లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### 8 ,9వ తేదీలలో పిఓ ,ఏపీఓలకు

# 3వ విడత శిక్షణ తరగతులు

## జిల్లా కలెక్టర్ దాసరి చందన.



**నల్గొండ బ్యూరో, మే 7 (నినాదం న్యూస్ )** రెండవ విడత శిక్షణ కార్యక్రమాలకు హాజరైన పిఓ,ఏపిఓ లకు ఈ నెల 8 ,9 తేదీలలో మూడో విడత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒకటి వరకు , మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, అందువల్ల పిఓ, ఏపీవోలు తప్పనిసరిగా ఈ శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆమె తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో మరోసారి పోలింగ్ సక్రమ నిర్వహణ, మాక్ పోలింగ్ తదితర అన్ని విషయాలపై వివరంగా పూర్తిస్థాయిలో శిక్షణఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను సమర్ధవంతంగా నిర్వ హించేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అందువల్ల పివో, ఏపీవోలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీని గెలిపించండి

**- కమాన్పూర్ కాంగ్రెస్ నాయకుల ఇంటింట ప్రచారం**



**రామగిరి మే 07 నినాదం న్యూస్:** పెద్దపల్లి లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీక్రిష్ణ గెలుపు కోసం విస్తృత ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండలం కేంద్రంలోని పెంచికల్‌పేట, ముల్కలపల్లి, లింగాల,నాగారం,శాలపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కలిపిస్తూ 5 న్యాయాలు,25 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ మ్యాన్ పేస్ట్ లోని పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకే ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలి పియ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు, జాతీయ విశిష్ట సేవా రత్న అవార్డు గ్రహీత దార మధు, మాల మహానాడు కమాన్ పూర్ మండలం అద్యక్షులు గోషిక లింగయ్య, కాంగ్రెస్ నాయకులు రమేశ్, రాజేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ యువజన నాయకుడు శ్యాం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 7 (నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ బెల్లంపల్లి పట్టణ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్యాం తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సమక్షంలో మంగళ వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాంకు పార్టీ కండువా కప్పి సాధరంగా కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలో పేతం చేయ డానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీలో చేరడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. నూతన చేరికలతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీమె జారి టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక కార్యకర్తను పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తిం చి వారికి సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,నాయకులు మునిమంద రమేష్,దావ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## వారసత్వ రాజకీయ నాయకులను ఓడించండి: స్వతంత్ర అభ్యర్థి జనగామ నరేష్




**మంథని మే 7( నినాదం న్యూస్):** ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని పెద్ద పల్లి పార్లమెంటరీ స్వతంత్ర అభ్యర్థి జనగామ నరేష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు రిజర్వేషన్లను పొందుపరచడం జరిగిందని అన్నారు. ఎస్సీ రిజర్వ్ అయిన పెద్ద పల్లి పార్లమెంటరీ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల్లో 3 ఎస్సీ రిజర్వు కేటాయించగా మూడింటిలో రెండు కాకా వెంకటస్వామి కుటుంబని చెందినవే అని అన్నారు. పెద్దపెల్లి పార్లమెంట్ సీటు కూడా కాక వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకి కేటాయించడంపై ఆయన మండిపడ్డారు. 50 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ను పెద్దపల్లి పార్లమెంటరీ సీట్ను రాజకీయంగా అనుభవిస్తున్నారని అన్నారు.అన్ని వర్గాలలోని ఓటర్లు ఈ విషయాన్ని గుర్తు ఎరిగి రాబోయే ఎంపీ ఎన్నికల్లో వెంకట స్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం వంశీని ఓడించాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా ఈ ప్రాంతం నుండి ఎదిగి ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు గాని యువకులకు గాని ఎలాంటి ఉపాధి అవకాశాలు చూపెట్టలేదని రాజకీయంగా ఇక్కడ ఉండి వేరే ప్రాంతాలలో ఫ్యాక్టరీలను నెలకొల్పి ఇక్కడ యువతకు మొండిచేయి చూపించారని ఆయన విమర్శించారు. స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన నన్ను బెంచ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ సమావేశంలో మ్యాక అంజయ్య సంకెనపల్లి దేవదాస్ బోయిని కనకయ్య ఈశ్వర్లు పాల్గొన్నారు.

# మీ సహకారంతోనే అలుపెరగని పోరాటాలు

- **నన్ను అరెస్ట్ చేసినప్పుడల్లా బెయిలిప్పిప్పించి ప్రోత్సహించింది మీరే**
- **మీరు తయారు చేసిన పోరాటాల బిడ్డను భారీ మెజారిటీతో గెలిపించండి**
- **కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ నాయకులను కోరిన బండి సంజయ్**



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు అందించిన సహకారంతోనే అలుపెరగని పోరాటాలు చేసి ఈ స్థాయికి ఎదిగానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసి అరెస్టైనప్పుడుల్లా తనకు బెయిలిప్పించి ప్రోత్సహించిన న్యాయవాదులందరికీ ఈ సందర్భంగా బండి సంజయ్ క్రుతజతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఉదయం కరీంనగర్ జిల్లా న్యాయస్థానం వద్ద బార్ అసోయేషన్ నాయకులను కలిశారు. ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోర్టు వద్దకు వస్తే,తాను అరెస్టయి బెయిల్ కోసం వచ్చినట్లుగా ఉందంటూ సరదాగా వ్యాఖ్యానించారు. మీరు తయారు చేసిన బిడ్డను. కరీంనగర్ లోని ప్రతి చౌరస్తాలో కొట్లాడిన వ్యక్తి. నేనే ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి అరెస్ట్ చేసినప్పుడల్లా బెయిల్ ఇప్పిస్తూ అండగా నిలిచిన మీ అందరికీ ధన్యవాదాలు. నేను ఎంపీగా 5 ఏళ్లలో రూ.12 వేల కోట్లు తెచ్చిన. అందులో రెండేళ్ల కాలం కరోనాతో వృధా అయ్యింది. అయినప్పటికీ రూ.5 వేల కోట్లతో జాతీయ రహదారుల విస్తరణ పనులు చేపట్టిన. కరీంనగర్ ఆర్వోబీకి కేంద్రం నుండి పూర్తి స్థాయిలో నిధులు తీసు కొచ్చిన. తెలంగాణలోనే అత్యధికంగా సీఆర్ఐ ఎఫ్ నిధులను తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తున్న. శాతవాహన వర్సిటీకి 12 బి హోదా, ఎస్సారార్ కాలేజీ, ఉమెన్స్ కాలేజీకి అటానమస్ హోదా తీసుకొచ్చిన. రూ.20 కోట్లో సీఐటీడీ భవనాన్ని నిర్మిస్తున్నం. రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఉన్నాయి అని వివరించారు. గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య జరుగుతున్న పోరులో మీరంతా తనకు మద్దతిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మోదీ సభకు స్వచ్ఛందంగా తరలిరండి

## ఎములాడ జన సభ ఏర్పాట్లను పరిశీలించిన సంజయ్



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):** వేములవాడలో రేపు ఉదయం జరిగే 'ఎములాడ జన సభ'ను దిగ్విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలు ఎండ వేడిమిని, వానలను తట్టుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడకు రావాలని తాము చేసిన విజప్తి మేరకు నరేంద్రమోదీ విచ్చేస్తున్నందున, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి మోదీ సభను కనీవినీ ఎరగని రీతిలో దిగ్విజయవంతం చేయాలని కోరారు. ఈరోజు సాయంత్రం వేములవాడ విచ్చేసిన బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణసహా స్థానిక నేతలతో కలిసి బాలానగర్ లోని బహిరంగ సభాస్థలిని పరిశీలించారు. సాయంత్రం కురిసిన వర్షంవల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించి అన్ని ఏర్పాట్లు చేసేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు. ఉదయం 8 గంటలకు ఎములాడ రాజన్న ఆలయాన్ని మోదీ సందర్శిస్తారు. అనంతరం నేరుగా బహిరంగ సభకు వస్తారు. ఎండ, వానలకు ఇబ్బంది లేకుండా ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం"అని తెలిపారు. తమ విజప్తి మేరకు మోదీ దక్షిణ కాశీగా పేరొందిన ఎములాడకు వస్తున్నందున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు.

# పిడుగుపాటుకు ఎద్దు మృతి



**సిర్పూర్, మే 07(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని నాగపెల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందింది. నాగేపల్లి గ్రామానికి చెందిన మోర్లే దసురు తన పొలంలో పనులకు వెళ్ళాడు. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. అదే సమయంలో అక్కడే సమీపంలో మేస్తున్న ఆయన ఎద్దుపై ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెంది. తన కు వ్యవసాయంలో ఆసరాగా ఉన్న ఎద్దు కళ్ళముందే పిడుగుపాటుకు మృతి చెందడంతో దసురు కన్నీరు మున్నీరయ్యారు.

# బిఆర్ఎస్‌కు నాయీబ్రాహ్మణుల సంపూర్ణ మద్దతు

**గుంజపడుగు హరిప్రసాద్**
**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**
**తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక**



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్ )** బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి ఈరోజు తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నాయకుల పూర్తి మద్దతును ప్రకటిం చారు. ఈరోజు నగరంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోయినపల్లి వినోద్ కుమార్ ని కలిసి, ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఈరోజు కరీంనగర్ లో కనబడుతున్న అభివృద్ధి అంతా నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు చేసిందేనని గత ఐదు సంవత్సరాలు బండి సంజయ్ ఎంపిగా ఉండి కూడ కేంద్రం నుండి ఒక్క రూపాయి తీసుకురాలేదని మతం పేరుతో యువకులను అయోమయానికి గురిచేశారని. కానీ ఈసారి బండి సంజయ్ మాటలు నమ్మే పరిస్థితిలో ఈ నియోజకవర్గ ప్రజలు లేరని వారు అన్నారు. అలాగే నాయీబ్రాహ్మణులు ఉద్యమ సమయం నుండి బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉన్నారని బోయినపల్లి వినోద్ కుమార్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ ఒక మేధావిగా తెలంగాణలో ఉన్న ప్రతి సమస్య మీద అవగాహన ఉన్న నాయకుడిగా కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని. కరీంనగర్ నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చడం, కొత్తపల్లి మనోహరబాద్ రైల్వే లైన్ మంజూరు, శాతవాహన యునివర్సిటీ అభివృద్ధి, నగరంలో ఇరవై నాలుగు గంటల మంచినీటి సరఫరా, కరీంనగర్, సిరిసిల్ల మెడికల్ కాలేజ్ ల మంజూరు, కొండగట్టు, వేములవాడ దేవస్థానాల అభివృద్ధి, వరంగల్ నుండి కామా రెడ్డిలతో ఇతర జాతీయ రహదారుల అభివృద్ధి ఇలా ఏ రంగంలో చూసిన బోయినపల్లి వినోద్ కుమార్ చేసిన అభివృద్ధే కనిపిస్తుందని అందుకే ఈ ఎన్నికలలో కరీంనగర్ ప్రజలు బోయినపల్లి వినోద్ కుమార్ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, నగర కోశాధికారి శ్రీరాముల రమేష్ మున్న జిల్లా నాయకుల నాగవెళ్ళి లక్ష్మణ్, సముద్రాల మదు, కళ్యాణం శ్రీనివాస్, గర్శకుర్తి విద్యాసాగర్, కొత్వాల అశోక్, గుంజపడుగు పవన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీసుల అవగాహన సదస్సు



**మునగాల,మే 7 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నరసింహుల గూడెంలో మునగాల పోలీసులు పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు కళాబృందం మహిళలు, విద్యార్థుల రక్షణ, చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై మరియు విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని,లక్ష్యం సాధించుట కోసం నిరంతర కృషి చేయాలని పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మునగాల ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే అధ్వర్యంలో మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని,గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలని, చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియపరచాలని,ఇంటర్నెట్ ను మంచి కోసం సద్వినియోగం చేసుకోవాలని, సోషల్ మీడియా లో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టరాదని,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ,చారి,గురులింగం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో విద్యుత్ శాఖకు భారీ నష్టం.

## విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చేసిన అధికారులు.

జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్) మంగళవారం సాయంత్రం హుజురాబాద్ నియోజకవర్గం లో అకస్మాత్తుగా వీచిన ఈదురు గాలులతో విద్యుత్ శాఖ కు భారీ నష్టం కలిగినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రం హుజురాబాద్ డివిజన్ పరిధిలో ఆకస్మికంగా వచ్చిన ఈదర గాలులతో హుజురాబాద్ డివిజన్ పరిధిలోని ఐదు 33 కెవి ఫీడర్స్ బ్రేక్ డౌన్ అయ్యాయని అయినప్పటికీ డివిజన్ సిబ్బంది జీవితం ప్రతిపాదికన సరిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరాను అందించినట్లు జమ్మికుంట పట్టణ ఏఐ సురేష్ చారి ఒక ప్రకటనలో తెలిపారు.



## బిఆర్ఎస్ గెలిపించాలంటూ

# ఉపాధి కూలీల వద్ద ప్రచారం.



భీమదేవరపల్లి మే 7 (నినాదం న్యూస్) హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం వంగరలో మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోమే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల లో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్,కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఉపాధి హామీపని చేస్తున్న కూలీలను అభ్యర్థిం చడం జరిగింది,తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో ఆయన ఉద్య మాన్ని నడిపించారని ఈసారి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోవినోద్ కుమార్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్ర మంలో వంగర మాజీ సర్పంచ్ ఆలూరి రజిత, వారి వెంటపార్టీ సీనియర్ నాయకులు కండె సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ నల్లగోని రాజు, వార్డు సభ్యులు గిన్నారపు కుమార్ స్వామి, రోడ్డ శ్రావణ్, గజ్జల వెంకటస్వామి, నల్లగోని కళ్యాణి, శ్రీదేవి, రామారావు కొమురయ్య, బత్తిన అశోక్, దొంత అశోక్, తదితరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపు కోసం

# గడప గడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**పాలేరు మే 7 (నినాదం న్యూస్):** నేలకొండపల్లిలోని మండలం 259 బూత్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు తిరుగుతూ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని మంత్రిని చేయాలని వారుకోరారు. మీ అమూ ల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించాలని నేలకొండపల్లి మండ లంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మం, కొండ బాల రాంబాబు, మైసా శంకర్, ఆనంతుల సత్యంమేస్త్రి, పొన్నగాని రాంభాస్కర్, గోరంట్ల చంటి, ఎస్కే జహంగీర్, బండి కరుణాకర్, నేలకొండపల్లి మండల నాయకుడు కుక్కల హనుమంతరావు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# కొప్పులకు మద్దతుగా ప్రచార జోరు



**ధర్మారం, మే 6 (నినాదం న్యూస్):** ఈరోజు పెద్దపెల్లి ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌గెలుపు కొరకు మల్లాపూర్, తండా - గోపలరావుపేట గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. గతం లో కొప్పుల ఈశ్వర్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాల గురించి వివరించి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు